బడ్జెట్‌పై భిన్నాభిప్రాయాలు

రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. వ్యవసాయానికి ఆమోదయోగ్యమైన బడ్జెట్ అని కొందరు నిపుణులు పేర్కొంటుండగా, విద్యారంగానికి అన్యాయం చేశారని పలువురు వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా బడ్జెట్‌పై అభిప్రాయాలు వారి మాటల్లోనే..

గొర్రెలు పంపిణీ చేయాలి



బడ్జెట్లో గొర్రెల యూనిట్లకు నిధులు కేటాయించడం బాగానే ఉంది. గతంలోనూ నిధులు మంజూరు చేసినా యూనిట్లను పంపిణీ చేయలేదు. ఈసారి ఇస్తే బాగుంటుంది. – ప్రణీత్, తొర్తి ఏర్గట్ల

ప్రజామోదమైన బడ్జెట్



రాష్ట్ర ప్రభుత్వం 2023–2024 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజామోదమైనది. ప్రజా సంక్షేమంతో పాటు ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజారోగ్యానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించింది. – రవీందర్ యాదవ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు, బోధన్

రుణమాఫీ అమలు చేయాలి



బడ్జెట్‌లో రుణమాఫీకి నిధులు కేటాయించడం మంచిదే. ప్రతిఏటా బడ్జెట్‌లో నిధులు కేటాయించడం లేదు. ఈసారి బడ్జెట్‌లో కేటాయించిన నిధులను రుణమాఫీకే ఖర్చు చేయాలి. – బద్దం రాజారెడ్డి, రైతు వేల్పూర్

యువతకు మొండిచేయి



రాష్ట్ర బడ్జెట్లో యువతకు ప్రభుత్వం మొండిచేయి చూపింది. యువత అభివద్ధి కోసం, ఉపాధి కల్పన కోసం కేవలం ఒక వెయ్యి 117 కోట్లు కేటాయించింది. ఈ కేటాయింపుతో యువత నిరాశ చెందింది. పరిశ్రమల కోసం నిధులివ్వకుండా యువతకు ఉపాధి ఎలా కల్పిస్తారు. – నన్నేసాబ్, సీపీఎం మండల కార్యదర్శి, వర్ని

ఓట్ల కోసమే బడ్జెట్



ఓట్లకోసమే మంత్రి హరీష్‌రావు బడ్జెట్ ప్రవేశపెట్టినట్లు అనిపిస్తుంది. దళిత బంధు కోసం, రుణమాఫీ కోసం పోయిన బడ్జెట్లో ఎన్ని కోట్లు ప్రవేశపెట్టినారు అవి పూర్తిగా ఖర్చు పెట్టలేదు. – కూనిపూర్ రాజిరెడ్డి, వర్ని

దళితులకు అండగా



దళిత జాతికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోంది అనడానికి ఈ బడ్జెట్‌లో దళిత బంధుకు కేటాయించిన నిధులే నిదర్శనం. దళితులకు జీవనోపాధి కల్పించడం కోసం 17,700 కోట్లను బడ్జెట్‌లో కేటాయించడం వల్ల నిరుద్యోగ సమస్య తీరి దళితులు ఆత్మాభిమానంతో తమ కాళ్లపై తాము నిలపడే రోజులు రానున్నాయి. – జీజీ రాం, న్యాయవాది, ఆర్మూర్

సముచిత ప్రాధాన్యం..



ఈ బడ్జెట్లో పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమం ఆరోగ్యం, విద్యా వైద్యానికి సముచిత ప్రాధాన్యత కల్పించారు. బడ్జెట్‌ను అన్ని తరగతుల వారికి సమానంగా ఖర్చు చేయాలి. – రాంరెడ్డి, వైస్ ప్రెసిడెంట్, కోటగిరి ఏఎంసీ, కల్లూర్

వైద్య సేవలు మరింత మెరుగు



రాష్ట్ర ప్రభుత్వం 2023–24కు గాను ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వైద్య, ఆరోగ్య శాఖలకు రూ. 12,161 కోట్లను కేటాయించడంతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు మరింత మెరుగైన సేవలను అందించడానికి ఆస్కారం ఏర్పడనుంది. ఆస్పత్రిలో మౌళిక సదుపాయల కల్పనకు నిధులు ఉపయోగకరంగా ఉంటాయి. – రమేష్, డిప్యూటీ డీఎంహెచ్‌వో, ఆర్మూర్

క్లుప్తంగా

అన్నదానానికి విరాళం



మాక్లూర్ : మండలంలోని అడవి మామిడిపల్లి శంభుని ఆలయానికి అదే గ్రామానికి చెందిన శ్రీనివాస్ పాటీవార్ రూ. 27,505 విరాళాన్ని సోమవారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సర్పంచ్ చింత మల్లారెడ్డికి అందజేశారు. మహా శివరాత్రిని పురస్కరించుకోని శంభుని ఆలయం వద్ద ఈ నెల 18న జరిగే అన్నదాన కార్యక్రమానికి ఈ విరాళం ఖర్చు చేయనున్నట్లు మల్లారెడ్డి తెలిపారు. సత్యనారాయణ, వెంకట్, భూషన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ తాలూకా అధ్యక్షుడికి సన్మానం



ఆర్మూర్ టౌన్ : పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో సోమవారం పలువురు టీఎన్జీవోస్ తాలుకా అధ్యక్షుడు శికారి రాజు, సభ్యులను సన్మానించారు. ఆర్మూర్ తాలుక టీఎన్జీవోస్ అధ్యక్షుడుగా ఎన్నికైన సర్వేయర్ శికారి రాజును, ఆర్ఐ అశోక్‌ను తహసీల్దార్ వేణుగోపాల్‌గౌడ్, విజయకాంత్‌రావు సిబ్బంది, సొసైటీ వైస్ సర్మే నవీన్, జంబిహనుమాన్ చైర్మన్ గోర్త దేవేందర్, పప్పుల రాజలింగం, బీఆర్ఎస్ నాయకులు పవన్, పండిత్ ప్రేమ్, సంజయ్‌సింగ్ బబ్లూ, లింగంపల్లి శివలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



మాక్లూర్ : బడ్జెట్‌లో రైతాంగానికి పెద్దపీట వేయటంపై హర్షం వ్యక్తం చేస్తూ జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని ధర్మోరా గ్రామంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే జీవన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఎంపీపీ మాస్త ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు సుక్కి సుధాకర్, పురుషోత్తంరావు, దారం ప్రవీణ్, చిన్‌రెడ్డి, నీరడి రవి, అమృత్, చందు, మల్లేష్, గంగాధర్‌లు పాల్గొన్నారు.

పట్టణ పేదలకు డబుల్ ఇళ్లివ్వాలి



బోధన్ : అర్హులైన పట్టణ పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని, సొంత స్థలాలున్న వారికి రూ. 5 లక్షల రుణాలు మంజూరు చేయాలని ప్రజా సంఘాల పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణ కేంద్రంలోని ఆర్డీవో ఆఫీసు ఎదుట ప్రజా సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో వివిధ వార్డుల పేదలు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవో రాజేశ్వర్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సీఐటీయు జిల్లా అధ్యక్షుడు శంకర్ గౌడ్, నాయకులు రవి, గంగాధర్, లక్ష్మి, సాయమ్మ, ఎర్రమ్మ, సుజాత, దివ్యాంగుల సంఘ నాయకులు సావిత్రి, రవి, వాజీద్, వినోద్, మహిళలు పాల్గొన్నారు.

కూలీలందరికీ పని కల్పించాలి



వర్ని : జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్క కూలికి పని కల్పించాలని వర్ని ఎంపీడీవో బషీరుద్దీన్ సూచించారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధిహామీ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. నెలరోజులకు సంబంధించిన పనులన్నింటికీ ప్రణాళికను ముందుగానే తయారు చేసుకుని కూలీలకు పని కల్పించాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించరాదని ఈజీఎస్ సిబ్బందికి, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఎంపీఓ చందర్ నాయక్, ఈజీఎస్ ఏపీవో మంజుల పాల్గొన్నారు.

పింఛన్‌దారులకు అల్పాహారం



కోటగిరి : కోటగిరి మండల కేంద్రంలోని పోస్టాఫీస్ ఆవరణలో వివిధ రకాల పింఛన్ తీసుకోవడానికి వచ్చిన 70 మంది వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు సోమవారం వైఎస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు టిఫిన్ ఏర్పాటు చేశారు. కోటగిరి మండల అధ్యక్షుడు తోట సుధాకర్, పారుగు మోస్రా మండల నాయకులు మహేష్, డాక్టర్ మధు, నరేష్ యాదవ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

బాల్కొండ : వరి పంటలో రైతులు వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని బాల్కొండ వ్యవసాయ అధికారి మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బస్సాపూర్‌లో రైతులతో కలిసి వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణంలో మార్పుల వల్ల అధికంగా అగ్గితెగులు, మొగిపురుగు, పాము పొడ తెగులు, ఉల్లికోడు వస్తుందన్నారు. వరి పంట ఎదుగుదలకు జింక్ సల్ఫేట్ లీటర్ నీటికి 2 గ్రాములు కలిపి ఎకరానికి 200 లీటర్ల నీటిని పిచికారి చేయాలన్నారు. పాముపొడు తెగులు నివారణకు ప్రోపికొనజల్200 ఎంఎల్ 200 లీటర్ల



వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. యూరియాను మోతాదుకు మించి వాడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో కృష్ణవేణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కాన్పులకు 'ప్రైవేట్'కు పంపిస్తే చర్యలు

రెంజల్(బోధన్) : ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవాలకు ప్రాధాన్యం ఇవ్వాలని. నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైన ప్రైవేట్ ఆస్పత్రులకు పంపిస్తే చర్యలు తప్పవని రెంజల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు వినయ్‌కుమార్ అన్నారు. రెంజల్ ఆస్పత్రి ఆవరణలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశలతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆరోగ్య విస్తరణ అధికారులు కరిపే రవీదంర్, శ్రావణ్‌కుమార్,



సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి

రాణి, మాలాందిలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలి



రెంజల్(బోధన్): వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరు పట్టుదలతో పని చేయాలని మాజీ ఎంపీపీ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొబిన్‌ఖాన్ సూచించారు. మండలంలోని సాటాపూర్‌లో మండల కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో నాయకులు శంకర్‌గౌడ్, సాయిబాబగౌడ్, సద్దాం, అమ్రాది శేఖర్, రాజు తదితరులున్నారు.

శిబిరంలో వసతులు కల్పించాలి



వర్ని : మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం వర్ని ఎంపీడీవో బషీరుద్దీన్ పరిశీలించారు. పరీక్షలు నిర్వహించిన రోగులకు అందుబాటులో ఉన్న అద్దాలను ఇస్తూ అవసరమైన వారికి నిజామాబాద్ రిఫర్ చేయాలని సూచించారు. శిబిరానికి వచ్చే రోగులకు అన్ని రకాల వసతులు కల్పించాలని సూచించారు.

లెప్రసీ వ్యాధిపై అవగాహన



పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండల కేంద్రంలోని ఆరోగ్య ఉపకేంద్రంలో ఆధ్వర్యంలో స్పర్శ లెప్రసీ వ్యాధిపై అవగాన సదస్సు నిర్వహించారు. ఆరోగ్య పర్యవేక్షకుడు సుభాష్ మాట్లాడుతూ శరీరంపై పాలిపోయిన తెలుపు, రాగి రంగుల్లో పూర్తి స్పర్శ కోల్పోయిన మచ్చలు, నరాలు నొప్పి, ఉంటే గుర్తించి చికిత్స చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పస్కనర్సయ్య, సర్పంచ్ కల్లెంమోహన్ రెడ్డి, ఉపసర్పంచి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ మోతె బోజకళ చిన్నారెడ్డి, సొసైటీ చైర్మన్ కల్లెం బోజరెడ్డి, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, పీహెచ్‌సీ వైద్యధికారిణి పూజారెడ్డి ఉన్నారు.

కంటి వెలుగు కేంద్రం ప్రారంభం

బోధన్‌టౌన్(బోధన్) : బోధన్ పట్టణంలోని హనుమాన్ టేకిడీ కాలనీలోని విద్యావికాస్ కళాశాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ ఖమర్ హైమద్, వార్డు కౌన్సిలర్ సుధారాణి, శరత్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

ఉత్తర తెలంగాణను ఎడారిగా మార్చేందుకు కుట్ర

ఆర్మూర్‌టౌన్ : కేసీఆర్ ఉత్తర తెలంగాణను ఎడారిగా మార్చేందుకు కుట్ర పన్నుతున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొల వెంకటేష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ నాందేడ్‌లో మీడియా సమావేశంలో మహారాష్ట్రకు బాబ్లీ ద్వారా శ్రీరాంసాగర్ నుంచి నీటిని ఎత్తిపోసుకొని తీసుకెళ్లమని మాట్లాడడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఉత్తర తెలంగాణ రైతుల, ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందన్నారు.

రుణాల కోసం ఇంటర్వ్యూలు

కమ్మర్‌పల్లి : కమ్మర్‌పల్లి మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం మైనారిటీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేస్తున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. వివిధ బ్యాంకులకు సంబంధించి 58 మంది అభ్యర్థులకు గాను 34 మంది అభ్యర్థులు హాజరు కాగా, ఎంపీడీఓ సంతోష్‌రెడ్డి, బ్యాంక్ అధికారులు వారి ధృవీకరణ పత్రాలను పరిశీలించారు. ఎంపీపీ గౌతమి, ఎంపీఓ శ్రీనివాస్‌గౌడ్, సూపరింటెండెంట్ గంగాధర్, కోఆప్షన్ మెంబర్ అఙ్మత్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్ జిల్లా ఆకాంక్ష న్యాయమైందే

బోధన్ : బోధన్‌ను జిల్లా ప్రకటించాలని డిమాండ్‌తో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఎదుట న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారానికి 50 వ రోజుకు చేరుకున్నాయి. 50 మంది విద్యార్థులు దీక్షలో కూర్చున్నారు. ఏబీవీపీ జిల్లా ప్రముఖ్ తలాండే ఈశ్వర్, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి మల్లేష్‌లు దీక్షలు ప్రారంభించారు. పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆజాద్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గంగారెడ్డి, న్యాయవాదులు హన్మంత్‌రావు, అడ్లూరి శ్రీనివాస్,రమేష్, శంకర్‌లు, నాయక్ సాయిలు, జాదవ్ పాల్గొన్నారు.

ఎడపల్లికి చేరిన పాదయాత్ర

ఎడపల్లి(బోధన్) : ఖమ్మం జిల్లా నుండి బయలుదేరిన మహా షిరిడి సాయి పాదయాత్ర సోమవారం ఎడపల్లికి చేరుకుంది. జనవరి 22వ తేదీన ఖమ్మం జిల్లా రఘునాథపాలెం ఆశ్రమం నుండి పాదయాత్ర బయలుదేరింది.40 రోజులపాటు సాగే పాదయాత్రలో 200 మంది భక్తులు పాల్గొన్నారు. నిర్వాహకులు సాంబశివరావు పాల్గొన్నారు.



ముగిసిన బ్రహ్మోత్సవాలు

ఎడపల్లి మండలంలో లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు సోమవారం ముగిశాయి. – ఎడపల్లి

కంటి వెలుగులో మెరుగైన చికిత్సలు

మాక్లూర్ : అనుభజ్ఞులైన కంటి వైద్యులతో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని ధర్మోరా గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో అనేక మంది కంటి జబ్బులతో బాధపడుతున్నారని ,కంటి వైద్యం ఖర్చుతో కూడుకున్న వైద్యం కాబట్టే కేసీఆర్ ఆధ్వర్యంలో కంటి వెగులు శిబిరాలను ఏర్పాటు చేయించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాస్త ప్రభాకర్, ఎంపీడీవో జె క్రాంతి, మండల వైద్యాధికారి సరిత, ఎంపీవో శ్రీనివాస్,



శిబిరాన్ని పరిశీలిస్తున్న జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు

కొత్తపల్లి ఎంపీటీసీ వోక్కర పురుషోత్తంరావు, సుక్కి సుధాకర్, దారం ప్రవీణ్, ఉపసర్పంచ్ చందు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని నిర్వీర్యం చేశారు



ఆర్మూర్‌లో బడ్జెట్ పత్రాలను దహనం చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు



బోధన్ పట్టణంలో..

ఆర్మూర్‌టౌన్ : విద్యారంగానికి అవసరమైన బడ్జెట్ కేటాయించకుండా విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని పీడీఎస్‌యూ ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు అనిల్‌కుమార్, నిఖిల్ పేర్కొన్నారు. ఆర్మూర్ పట్టణంలోని అంబేడ్కర్‌చౌరస్తా వద్ద పీడీఎస్‌యూ ఆర్మూర్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో విద్యా రంగానికి తక్కువ నిధులు కేటాయించడంపై నిరసి స్తూ బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. విద్యారంగానికి కేవలం 6.57 శాతం కేటాయిండంపై అన్యామన్నారు. నాలుగేళ్లుగా ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు రూ. 3,500 కోట్లు పెండింగ్‌లో ఉన్న విడుదల చేయకపోవడం సిగ్గుచేటన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి దుర్గాప్రసాద్, నవీన్, వంశీ పాల్గొన్నారు.

విద్యారంగానికి అన్యాయం

బోధన్ : రాష్ట్రబడ్జెట్‌లో విద్యారంగానికి అన్యాయం చేశారని పేర్కొంటూ సోమవారం పట్టణ కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో పీడీఎస్‌యూ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆజాద్, పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు అశుర్, నాయకులు సాయి కృష్ణ, మురళి, వంశీ పాల్గొన్నారు.

విద్యాలయాల్లో ఫుడ్ ఫెస్టివల్



కోటగిరిలో విద్యార్థులు తయారుచేసిన పదార్థాలను పరిశీలిస్తున్న ఏసీపీ కిరణ్‌కుమార్

కోటగిరి : మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో సోమవారం ఫుడ్ కార్నివల్ (జైకా కా తడ్కా) నిర్వహించారు. ముఖ్య అతిథిగా బోధన్ ఏసీపీ కిరణ్ కుమార్ పాల్గొన్నారు. పాఠశాల బాలబాలికలు తయారు చేసిన వంటకాలు ఘుమఘుమలాడించాయి. కోటగిరి హైస్కూల్ విద్యార్థి ఇటీవల జాతీయ సైన్స్ కాంగ్రెస్‌లో ప్రతిభ చూపడంపై అభినందించారు. హెడ్ మాస్టర్ గాలప్ప, ఫిజికల్ డైరెక్టర్ ఎస్.సాయిబాబాను అభినందించారు. ఎస్సై మచ్చేందర్ రెడ్డి ఉన్నారు.



ఆర్మూర్‌లోని లోటస్ స్మార్ట్ స్కూల్‌లో పాప్‌కార్న్ తింటున్న చిన్నారులు

లోటస్ స్మార్ట్ స్కూల్‌లో పాప్‌కార్న్ డే..

ఆర్మూర్‌టౌన్ : ఆర్మూర్ పట్టణంలోని లోటస్ స్మార్ట్ స్కూల్ సోమవారం పాప్‌కార్న్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ వెంట పాప్‌కార్న్‌ను తెచ్చుకుని అల్పాహారంగా స్వీకరించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ పవార్ అంబిక, మాట్లాడుతూ. తల్లితండ్రులు తమ పిల్లలకు జంక్‌ఫుడ్ అలవాటు చేయకుండా పాప్‌కార్న్ లాంటి ఆయిల్ లేని ఫుడ్ తినిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పల్లవి రెడ్డి, విద్యార్థుల తల్లితండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

ముగిసిన బంగారు వెంకన్న బ్రహ్మోత్సవాలు



బాల్కొండ : ముప్కాల్ మండలం వెంచిర్యాల్ గ్రామంలో నిర్వహించిన బంగారు వెంకన్న బ్రహ్మోత్సవాలు సోమవారం చక్రస్నానంతో ముగిశాయి. ఆలయ ప్రాంగణంలో స్వామి వారికి సతీసమేతంగా చక్రస్నానం నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వైభవంగా చండీయాగం



బాల్కొండ : మండలంలోని చిట్టాపూర్‌లో సాయి దివ్యక్షేత్ర ఆలయం ఆవరణలో సోమవారం రాజ శ్యామాల సహిత చండీయాగంను వైభవంగా నిర్వహించారు. రాజా శ్యామాల నవరాత్రుల సందర్భంగా లోక కల్యాణార్థం యాగం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం శ్రీచక్ర పూజ, సిరిజ్యోతులు, చక్రార్చనను భక్తులు భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ సందర్భంగా మాతాజీ వేణుశ్యామ మాట్లాడుతూ మానవ దేహానికి, శ్రీ చక్రానికి ఉన్న సంబంధాన్ని వివరించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

సిద్ధుల గుట్టపై ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్ : ఆర్మూర్ పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై ఉన్న శివాలయంలో సోమవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా జక్రాన్‌పల్లి జెడ్పీటీసీ తనూజ శివాలయంలో శివలింగానికి పంచామృతంతో అభిషేకం చేశారు. రామాలయం, దుర్గామాత, దత్తాత్రేయ, అయ్యప్ప ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పల్లకీసేవ నిర్వహించారు. అనంతరం 50వ సోమవారం ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఏనుగు శేఖర్‌రెడ్డి, బి.సుమన్, పీసీ గంగా



పల్లకీసేవ నిర్వహిస్తున్న భక్తులు

రెడ్డి, కౌన్సిలర్లు తాటి హన్మాండ్లు, రమేష్, టీఆర్ఎస్ నాయకలు శివకుమార్, సుంకరి రమేష్, పండిత్‌ప్రేమ్, పూజ నరేందర్, బి.కిషన్, నక్కల లక్ష్మణ్, మల్లయ్య, చిన్నారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

వేల్పూర్ : వేల్పూర్ మండల కేంద్రంలో పది మంది లబ్దిదారులకు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మంజూరు చేయించిన సీఎం సహాయనిధి చెక్కులను మండల బిఆర్ఎస్ నాయకులు సోమవారం స్థానిక బిఆర్ఎస్ కార్యాలయం వద్ద అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు రేగుల్లరాములు, బబ్బూరు ప్రతాప్‌రెడ్డి, పిట్లసత్యం, రాజేందర్ పాల్గొన్నారు.

8 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

మాక్లూర్ : మండలంలోని అడవి మామిడిపల్లి శివారు గుత్ప చౌరస్తా వద్ద గల శ్రీ అపురూప వెంకటేశ్వర ఆలయంలో ఈ నెల 8 నుండి 11వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్ పర్సన్ అమృతలత తెలిపారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో మాట్లాడారు. 8న స్వామి వారి అలంకార సేవతో ఉత్సవాలు ప్రారంభమై 9న శ్రీవారికి సుప్రభాత సేవ, ధ్వజారోహణం, 10న శ్రీవారి కల్యాణోత్సవం, 11న చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని తెలిపారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



రెంజల్(బోధన్) : మండలంలోని బాగేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రాంమందిర్‌కు శోభా వెంకట్‌రెడ్డి దంపతులు రూ. 2 లక్షల విరాళాన్ని అందించారు. సోమవారం స్థానిక సర్పంచ్ పాముల సాయిలు, ఆలయ కమిటీ ప్రతినిధులకు చెక్కును అందించారు. గ్రామానికి చెందిన వెంకట్‌రెడ్డి వ్యాపారరిత్యా హైద్రాబాద్‌లో స్థిరపడ్డారు.

ఉత్తమ సీసీ అవార్డు గ్రహీతకు సన్మానం

వేల్పూర్: గణతంత్ర దినోత్సవం రోజు ఉత్తమ సీసీగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న వేల్పూర్ మండల ఐకేపీ సీసీ ఏడెల్లి రవిని అక్లూర్ గ్రామంలోని మహిళా సమాఖ్యలో సోమవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ జైడి నాగధర్‌రెడ్డి, ఐకేపీ ఏపీఎం కిరణ్,సీసీ మురళి, స్త్రీనిధి అసిస్టెంట్ మెనేజరు రమేశ్, ప్రసాద్, నవీన్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పీవోడబ్ల్యూ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

మాక్లూర్ : రాష్ట్ర మూడో మహాసభల వాల్ పోస్టర్లను ప్రగతిశీల మహిళ సంఘం (పీవోడబ్ల్యూ) జిల్లా ప్రధాన కార్యదర్శి సవిత ఆవిష్కరించారు. సోమవారం మండలంలోని ఒడ్డేట్‌పల్లిలో ఈ నెల 7, 8 తేదీల్లో జరిగే మహాసభలకు సంబంధించి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే మూడవ మహాసభలకు హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో కళావతి, సౌదర్య, గంగూబాయి, బాలమణిలు పాల్గొన్నారు.

సీసీ డ్రైన్ నిర్మాణ పనులు ప్రారంభం

రెంజల్(బోధన్): మండలంలోని సాటాపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో సోమవారం సీసీ డ్రైన్ నిర్మాణ పనులను సర్పంచ్ ప్రారంభించారు. గ్రామ పంచాయతీ సాధారణ నిధుల నుంచి రూ. 5 లక్షలతో పనులు చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు, ఎంపీటీసీ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.